జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 07 జనవరి 2026 పేజీలు : 14




2 లో..

రోడ్డు భద్రతా పాటించాలి

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# సంబరాలు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్లెక్సీలకు పాలాభిషేకం
- స్వీట్లు పంచి బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- నల్గొండను కార్పొరేషన్ చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డిదే
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి
- కార్పొరేషన్ ఎన్నికల్లో నల్లగొండపై కాంగ్రెస్ జెండా ఎగరాలి
- పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది
- ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిలకు కృతజ్ఞతలు

2 లో..



### మట్టి మాఫియా చేతులో..
# ప్రకృతి విలవిల

- మాయమవుతున్న గుట్టలు.. కబ్జా పాలు అవుతున్న భూములు
- రేయింబవళ్లు ఆగని అక్రమ మట్టి రవాణ
- మట్టి టిప్పర్ల రాకపోకలకు ఎస్ ఎస్పీ నాల్ ధ్వంసం
- ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటున్న అధికారులు
- అధికారపార్టీ పేరు చెప్తూ కొనసాగుతున్న దందా
- ఇప్పటికే 30 వేల టన్నులకు పైగా మట్టి తరలించారంటు ఆరోపణలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

3 లో..

మిర్యాలగూడలో వైవిద్య భరితమైన, విలువైన వృక్షలు కలిగిన గుట్టలు మట్టి మాఫియా చేతికి చిక్కిమాయమ వుతు న్నాయి...ఇసుక, కంకర వంటి సహజ వనరులను దోచేసే అక్రమార్కులంతా ఒక్కటై ఇప్పుడు దందాను రేయింబవళ్లు తేడా లేకుండా కొల్లగొ డుతుండటంతో ప్రకృతివిలవిల లాడుతుంది... అధికారం మార్పు జరిగిన ప్రతి సారీ.. ఆయా పార్టీ లోకి జంప్ చేస్తూ కీలక ప్రజాప్రతినిధి పేరు చెబుతూ... అధికారులను మామూళ్లతో మచ్చగా చేసుకుని.. లేదంటే ఒత్తిడి తీసుకువచ్చి.. తమ దందాను యదేచ్చగా కొనసాగిస్తున్నారు.



### దుప్పలపల్లి గ్రామ సర్పంచ్
# ప్రమాణ స్వీకారం

**నాయకురాలు కాదు సేవకురాలుగా మీ ముందుకు వస్తున్న**



**నల్గొండ రూరల్ జనవరి 6(ప్రజా జ్యోతి)**

నల్గొండ మండలంలోని ఎం. దుప్పలపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏవో శ్రీనివాస్ వార్డు సభ్యులతో ప్రమాణం స్వీకారం చేయించారు. సర్పంచ్ కోమటిరెడ్డి ...మిగతా 2లో

# ఎంపీడీవోను సన్మానించిన పలువురు

**చిట్యాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మ తిరిగి బాధ్యతల స్వీకరించి విధుల్లో చేరిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన పలువురు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుల పల్లపు బుద్ధుడు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,వేంబావి గ్రామ సర్పంచ్ గునుగంటి అలివేలు వెంకన్న, సెక్రటరీ సరిత, దనమ్మ,కొంగరక ప్రసాద్,బోగరి నరసింహ,పామనగుల వెంకన్న,బోడిగ ప్రసాద్,ఉయ్యాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన
# మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్



**నల్గొండ జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్,చిట్యాల లయన్స్ క్లబ్ చైర్మన్ జనగాం రవీందర్ గౌడ్,ఆయన కుమారుడు జనగాం కళ్యాణ్ (కిట్టు)లు ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భం గా ఇటీవల లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో పొలిటికల్ సైన్స్ విభాగం నందు మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన కళ్యాణ్ ను ఎమ్మెల్యే అభినందించారు.

# రోడ్డు భద్రతా పాటించాలి

## జూనియర్ సివిల్ జడ్జ్ భవ్య

**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

మంగళవారం కోదాడ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి భవ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చదువుపై దృష్టి పెట్టాలని ఇతర వాహనాల ను చూడాలని ఆలోచన చేయవద్దని పొరపాటున డ్రైవింగ్ చేసి ప్రమాదానికి గురైతే కుటుంబానికి దూరమవుతారని ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ వార అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య పాఠశాల ప్రిన్సిపల్ బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ పివిఎస్ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పలపల్లి గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**నాయకురాలు కాదు సేవకురాలుగా మీ ముందుకు వస్తున్న**

(మొదటి పేజీ తరువాయి)

సంధ్యారాణి నరసింహారెడ్డి ఉప సర్పంచ్ మనీ మద్ది అనూష వాడు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానం చేసి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు గత నెలలో సర్పంచ్ బంధువు గ్రామానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి అమెరికాలో మృతి చెందడంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది. ఈరోజు వార్డు సభ్యులు, సెక్రటరీ మమత, బిజెపి మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గ్రామాభివృద్ధికి నా వంతు సహకరిస్తా**

గ్రామాభివృద్ధికి సహకరిస్తానని సంగీత దర్శకుడు కొండేటి చరణ్ అర్జున్ అలియాస్ చిన్ని చరణ్ అన్నారు ఏం దుప్పలపల్లి గ్రామంలో సోమవారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రచయిత చింతల యాదగిరి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సమిష్టిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మీ ముందు ఉంటామని వారు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ కోమటిరెడ్డి సంధ్యారాణి నరసింహారెడ్డి చరణ్ అర్జున్ అలియాస్ (చిన్ని చరణ్), చింతల యాదగిరిని సన్మానించారు.

# విద్యార్థుల గుజారి పాట నృత్యం అద్భుతం

**నాంపల్లి,జనవరి, 06 (ప్రజా జ్యోతి):**

మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్ కు ఎంఈఓ మల్లికార్జున రావు పాఠశాల సందర్శనకు విచ్చేసినప్పుడు విద్యార్థులు బమ్మెర పోతన కళాబృందం గుజారీ పాట నృత్యం రూపంలో వారికి ఘన స్వాగతం పలికినట్లు స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులు దామోదర చారి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల కళారూపం అద్భుతంగా ప్రదర్శించారని, తనకి ఎంతగానో నచ్చిందని అందుకు వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రమాదేవి, సుధాకర్ రెడ్డి, కృపాచారి, రాజేశ్వరి, బాసాని వీరయ్య, విష్ణు నారాయణ ఉపాధ్యాయులతో పాటు సిఆర్పి ఈదయ, కేశవులు, రికార్డ్ అసిస్టెంట్ నాగేంద్రం, విద్యార్థులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం**

**స్వీట్లు పంచి బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**నల్గొండను కార్పొరేషన్ చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డిదే**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి**

**కార్పొరేషన్ ఎన్నికల్లో నల్లగొండపై కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది**

**ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిలకు కృతజ్ఞతలు**

**నల్లగొండ టౌన్ జనవరి 6 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ కావడంతో రాష్ట్రంతో పాటు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారులకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్ఆర్ ఏ పెరుగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో నల్లగొండ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. హంగు, ఆర్భాటాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. నల్లగొండ పట్టణంలో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, ఆ తర్వాత ఎంతో మేలు




జరుగుతుందన్నారు.నల్లగొండ పట్టణంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషితోనే జరిగిందన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో నల్లగొండలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

## ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం

**అమరావతి,**

తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వన్టౌన్ సీఐ విజయ్కుమార్పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఓఎన్జిసి పైపులైన్లో గ్యాస్ లీక్

## భారీగా ఎగిసిపడ్డ మంటలు

## అప్రమత్తం అయిన అధికారులు

**అంబేద్కర్ కోనసీమ,**

మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి బాటలు

**గరిడేపల్లి,జనవరి 06,(ప్రజా జ్యోతి):**

దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు.కల్మల్ చెరువు



గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో దాతల సహకారంతో టాయిలెట్లు,స్టోర్ రూమ్ నిర్మాణ పనులకు మంగళ వారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులే కాక గ్రామంలోని దాతలు సహకరం తీసుకొని గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానని తెలిపారు,గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకటరెడ్డి తల్లి లక్ష్మమ్మ సొంత ఖర్చులతో టాయిలెట్ల నిర్మాణానికి సహకరించగా,బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుగురు సత్యనారాయణ రెడ్డి నారాయణమ్మ స్టోర్ రూమ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన పనుల విషయంలో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దాతల ఇద్దరిని శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుత్తికొండ వెంకటరమణారెడ్డి,కుక్కునూరు అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కందుల త్రివేణి నవీన్, అమరవరపు నాగయ్య,ఆర్ వెంకటరెడ్డి,ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి,గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపటం చట్ట రీత్యా నేరం

**ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్**

హుజూర్ నగర్ జనవరి 06 (ప్రజా జ్యోతి)

మైనార్టీ తీరని బాల బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మోటార్ వాహనాల చట్టంలో పొందుపరిచిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవటం, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం కూడా చట్ట ప్రకారం నేరమన్నారు. అట్టి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల వల్ల కుటుంబాలు అగాధం లోకి నెట్టబడుతున్నాయనీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్ నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, హెడ్ కానిస్టేబుల్ రాములు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# మట్టి మాఫియా చేతులో..
# ప్రకృతి విలవిల

**మాయమవుతున్న గుట్టలు..**

**కబ్జా పాలు అవుతున్న భూములు**

**రేయింబవళ్లు ఆగని అక్రమ మట్టి రవాణ**

**మట్టి టిప్పర్ల రాకపోకలకు ఎన్ ఎస్పీ_నాల్ ధ్వంసం**

**- ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటున్న అధికారులు**

**- ఆదికారపార్టీ పేరు చెప్తూ కొనసాగుతున్న దందా**

**- ఇప్పటికే 30 వేల టన్నులకు పైగా మట్టి తరలించారంటు ఆరోపణలు**

**- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**

**మిర్యాలగూడ,జనవరి 06,( ప్రజాజ్యోతి ) :**

మిర్యాలగూడలో వైవిద్య భరితమైన, విలువైన వృక్షలు కలిగిన గుట్టలు మట్టి మాఫియా చేతికి చిక్కిమాయమవుతున్నాయి...ఇసుక, కంకర వంటి సహజ వనరులను దోచేసే అక్రమార్కులంతా ఒక్కటై ఇప్పుడు దందాను రేయింబవళ్లు తేడా లేకుండా కొల్లగొడుతుండటంతో ప్రకృతివిలవిల లాడుతుంది... అధికారం మార్పు జరిగిన ప్రతిసారీ.. ఆయా పార్టీలోకి జంప్ చేస్తూ కీలక ప్రజాప్రతినిధి పేరు చెబుతూ... అధికారులను మామూళ్లతో మచ్చగా చేసుకుని.. లేదంటే ఒత్తిడి తీసుకువచ్చి.. తమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.మైనింగ్ శాఖ, రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో జరిగే మట్టి దందాపై తమకేమీ పట్టనట్లువ్యవహరిస్తుండగా.... తమకిక అడ్డే లేదన్న రీతిలో పరిమితికి మించి వందలాది ట్రిప్పుల మట్టిని ప్రధాన రోడ్ల మీదుగా అనుకున్న చోటికి తరలిస్తున్న తీరు ఆరోపణలకుబలాన్నిస్తోంది. గోరంత పర్మిషన్ తీసుకొని.. కొండలను పిండి చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పెడుతున్నా.. అధికారులు మట్టి మాఫియా పై మౌనం ప్రదర్శించడం సర్వత్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

## సుమారు 30 వేల టన్నుల మట్టి తరలింపు:-

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ శివారులలో సర్వే 795 నుంచి మట్టిని అక్రమార్కులు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు.పెద్ద పెద్ద ప్రొక్లేయిన్స్ పెట్టి,దాదాపు 16 టిప్పర్లు రోజుకు రెండు నుంచి మూడుట్రిప్పులను వేస్తూ మట్టి దందా చేస్తున్నారు.ఒక్కో టిప్పర్ లో సామర్థ్యం మేరకు అన్ని పర్మిషన్లతో 28 టన్నులు తరలించాల్సి ఉండగా అంతకుమించి రవాణా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రోజుకు 48 టిప్పర్ల మట్టి చొప్పున సుమారు నెలరోజులుగా గుట్టను గుల్ల చేసి 30 నుంచి 40 వేల టన్నుల మట్టిని కాంట్రాక్టర్లకు, ఇతర వర్గాలకు అమ్మేసినట్లు సమాచారం. ఒక్కో టిప్పర్ మట్టి మార్కెట్ లో రూ. 5 వేల నుంచి 7వేలకు అమ్మేస్తున్నారు.ఈ లెక్కన ఈ మట్టి మాఫియ ఇప్పటికే సుమారు రూ. 15 కోట్ల విలువైన 40 వేల టన్నుల మట్టిని బ్లాక్ మార్కెట్లో దర్జాగా అమ్మేసినట్లు తెలుస్తోంది.

## ఎన్ ఎస్పీ_నాల్ ధ్వంసం అన్నదాతల ఆందోళన:-

ప్రభుత్వం రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో రైతు భరోసా ఇస్తూ సాగునీటిని అందించే కాల్వలను పునరుద్ధరిస్తూ ముందుకు సాగుతోంది ప్రభుత్వం.అయితే మట్టి మాఫియా తమ అక్రమ సంపాదనే లక్ష్యంగా మట్టి టిప్పర్ల రాకపోకలకు అవంతిపురం వద్ద ఎన్ ఎస్పీ_నాల్ ను ధ్వంసం చేస్తున్నారని,ఎన్ఎస్పి కాల్వతోపాటు తమ పొలం బాటలపై అడ్డగోలుగా టిప్పర్లు నడుపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏకంగా అన్నదాతలే ఆందోళనకు దిగగా,పోలీసులు రంగ ప్రవేశం చేసి డీల్ కుదుర్చుకొని రైతన్నల ఆవేదనను గాలికి వదిలేసినట్లు రైతన్నలు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకపోతే మండల, డివిజన్, జిల్లాస్థాయిలలో సంబంధిత శాఖల కార్యాలయాల వద్ద నిరాహార దీక్షకు సిద్ధమయ్యామని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.


## మట్టి తరలింపుకు పర్మిషన్ లేదు - మైనింగ్ ఏడి బాలు

అవంతీపురం నుంచి మట్టితరలింపుకు ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదు.టన్ను మట్టి తరలించేందుకు రూ. 26 రాయల్టీ ఫీజు, రూ. 21 పర్మిట్ పన్ను, రూ. 07 డిస్టిక్ మినీరియల్ ఫండ్( డి ఎంఎఫ్ టి ), రూ 02 స్టేట్ మినీరియల్ ఫండ్( ఎస్ ఎం ఎఫ్ టి), ఐటి కలిపి మొత్తం రూ. 56 ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని మైనింగ్ ఏడీ తెలిపారు. అయితే ఈ లెక్కన గడిచిన నెల రోజులుగా ఎలాంటి పర్మిషన్స్ లేకుండా సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల మట్టి అక్రమార్కులు బహిరంగ మార్కెట్ కు తరలించడం తో ప్రభుత్వ ఆదాయానికి సుమారుగా 22.57 లక్షలు గండి పడినట్లు తెలుస్తుంది.

## అక్రమ మట్టి తరలింపు సంబంధం లేదు
## - తహసిల్దార్ శ్రీనివాస శర్మ

మిర్యాలగూడ మండలం అవంతిపురం లో జరుగుతున్న మట్టి తరలింపు పై ఎమ్మార్వో వివరణ ఇస్తూ మట్టి రవాణా అంశం తమ పరిధిలోకి రాదని మైనింగ్ ఏడిని సంప్రదించాలని చెప్పటం గమనార్హం. రైతుల, ప్రభుత్వ భూములు, గుట్టలు, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన వాటితో పాటు ఇతర ల్యాండ్ ల రక్షణకు ఏర్పాటైన రెవెన్యూ శాఖలో పని చేస్తూ అడ్డగోలుగా సాగుతున్న మట్టి రవాణా వ్యవహారం తమ పరిధి కాదని చెప్పటం గమనార్హం.

ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మట్టి మాఫియాచారం నుండి ప్రకృతిని, సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.





# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి: జడ్జి ఎండి గౌస్ పాషా

**తుంగతుర్తి,జనవరి6,(ప్రజా జ్యోతి):**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్జి ఎండి.గౌస్ పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. చిన్న వయస్సులో బాల్యవివాహాలతో ఇబ్బందులకు గురవుతారన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలు, ఈ వివాహాలు చేస్తే చట్టపరంగా తీసుకునే చర్యలపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు, మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, కోర్టు సూపరింటెండెంట్ శ్రీనివాస్, న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, వజీర్, కుంభం రణధీర్, జిల్లా కుమారస్వామి,




జిలకర చంద్రమౌళి, గుగులోతు రాజారాం నాయక్, మల్లెపాక రవి, బానోతు సతీష్, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి)**



జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక ఆకాంక్ష పాఠశాలకు చెందిన విద్యార్థి ఎ.భాను ప్రకాష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 69 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలలో నల్లగొండ జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు ఎంపికైనాడు. ఈనెల 7 8 9 10 11 తేదీలలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బయ్యారంలో జరగబోయే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనాడు. జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు వైస్ ప్రిన్సిపాల్ యం డి.కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# మోదుగులమల్లెపల్లిలో చీరల పంపిణీ చేసిన సర్పంచి

చింతపల్లి జనవరి 06 (ప్రజాజ్యోతి)ప్రభుత్వం చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో కొనసాగుతుంది. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోనే భాగంగా మోదుగులమల్లెపల్లి గ్రామ పంచాయతీలో వి.ఓ.ఏ సుకన్య ఆధ్వర్యంలో సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ చేతుల మీదగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచి మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతిపేద మహిళకు ఇందిరమ్మ చీరలు అందిస్తామన్నారు. గ్రామంలో స్థిరనివాసులై రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు చూపించి చీరలు పొందవచ్చని మహిళలకు



తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్, వి.ఓ.ఏ సుకన్య,మహిళలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక .

**నడిగూడెం, జనవరి 6, ప్రజా జ్యోతి:**



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక శాస్త్రం(టీజీటీ) ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అంబటి సాయమ్మ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు సావిత్రిబాయి పూలే అవార్డులకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా సాయమ్మ జిల్లా స్థాయిలో పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 8న సూర్యాపేటలో నిర్వహించే అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమె జిల్లా అధికారుల నుండి అవార్డును స్వీకరించనున్నారు. అవార్డుకు ఎంపికైన సాయమ్మను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

# గ్రామకంఠం భూములు కాపాడాలని ఎంపీడీఓని కలిసిన: సర్పంచి

చింతపల్లి జనవరి 06(ప్రజాజ్యోతి) గత ప్రభుత్వ హయాంలో గ్రామకంఠంలో ఉన్న భూములను కొందరు అక్రమంగా కబ్జా చేశారని వాటిని కాపాడాలని మోదుగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ మంగళవారం ఎంపీడీఓ సుజాతను కలిశారు. గ్రామకంఠం పరిధిలో కొంతమేర ప్రభుత్వం భూమి ఉందని కావాలనే కొందరు ఆ భూములను అక్రమంగా కబ్జా చేశారని తెలిపారు. అక్రమానికి గురైన గ్రామకంఠం భూములను అధికారులు స్వాధీనం చేసుకొని గ్రామపంచాయతీకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఏపిఓ శౌరిరెడ్డి కలిసి గ్రామ సమస్యల గురించి వివరించారు. గ్రామానికి ఉపాధిహామీ



పథకం ద్వారా ఇంకుడు గుంతలు గాని,మరుగు దొడ్ల నిర్మానానికి సంబంధించిన పథకాలు ఉంటే గ్రామ ప్రజలకు అందేవిదంగా చూడాలని కోరారు. ఇప్పటికే గ్రామంలో మరుగు దొడ్లు,ఇంకుడు గుంతలు లేక కొంతమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఏపిఓ దృష్టికి తీస్తుళ్లారు.

## ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి:సంగిశెట్టి కిష్టఫర్

వలిగొండ జనవరి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి)

ప్రభుత్వం మలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి కిష్టఫర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధాన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని ఈ నెల 10 వ తేదీన సూర్యాపేటలో నిర్వహించే భాహిరంగ సభలొ చర్చించుడం జరిగితుందని, ఈ ప్రాంతం నుండీ ఉద్యమకారులుఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.



# ఆజాద్ కోచింగ్ సెంటర్ అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాట్లు.....

**మోతె జనవరి 6( ప్రజా జ్యోతి ):**

మంగళవారం మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం యాజమాన్యం హరిహరపుత్ర అయ్యప్ప దీక్ష స్వాములకు ఘనంగా బిక్షం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ.... కులమతాలకు అతీతంగా, మతసామ రహస్యాన్ని చాటుతూ ప్రతి ఏటా అయప్ప దీక్ష కూలిన భక్తులకు పాఠశాలలో వృక్షం ఘనంగా ఏర్పాటు చేస్తూ స్వాముల ఆశీర్వాదాలను స్వీకరిస్తాను. గత 33 సంవత్సరాలుగా సైనిక, నవోదయ, గురుకుల, ఏకలవ్య, సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాల్లో వందకు పైగా ఫలితాలు సాధిస్తున్నట్లు ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఏట నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ వీరాంబి, ప్రిన్సిపల్ సఫియా, డైరెక్టర్ అబ్దుల్ ఆజాద్ సయ్యద్ మియా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన జాగృతి కళాశాల ప్రిన్సిపాల్

**భువనగిరి,రూరల్ జనవరి 6(ప్రజాజ్యోతి)**

జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్






1,2,3,ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా,నాగిరెడ్డిపల్లి ఏం బావి ఎర్రంబెల్లి,గ్రామాలలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజుకు చేరుకున్నాయి.ఈ శిబిరాలనుకళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం సందర్శించడం జరిగింది. గత 4,,రోజులు భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు వాతావరణ మార్పు వలన వచ్చి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన,కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ,సర్పంచ్ జెక్క రాఘవేందర్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్ ఇస్తారి సుధా కిషోర్లు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**వలిగొండ జనవరి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రతా నిమాలు పాటించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మేజీషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకొని స్థానిక పవిత్రఆత్మ పాఠశాల నుండి సాయి గణేష్ ఫంక్షన్ హాలువరకు రోడ్డు మార్గం ద్వారా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రమాధాల నివారణకు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సీటు బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం ఈ ఓ భాస్కర్, ఎస్సై యుగేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్లు హర్షవర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, నాయకులు కొండూరు బాలరాజు, స్వామీ రాజు, పాలకూర్ల వెంకన్న ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సొసైటీ సీఈఓపై చర్యలు తీసుకోవాలి

**నేరేడుచర్ల జనవరి 6 (ప్రజా జ్యోతి)**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికలదిన్నె గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న గుండు వెంకన్న సిబ్బంది ఇద్దరు ఉండగానే తాళాలు వేసి బయట ఉంచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వెంటనే అతనిపై చర్య తీసుకోవాలని స్టాఫ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాన జింకల భాస్కర్ కోరారు సీఈఓ వెంకన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆఫీస్ రూములకు తాళాలు వేసుకొని ఇస్తారాజ్యంగావెళ్తున్నాడు ఎప్పుడు వచ్చేది ఎప్పుడు పోయేది తెలవకుండా చేస్తున్నాడని తాళాలు ఎందుకు వేస్తూ అని జింకల భాస్కర్ అడగ నా ఇష్టం నా ఊరు నా సొసైటీ నేను అంతే చేస్తా నువ్వేం చేస్తావు అంటూ సమాధానం ఇస్తున్నాడు ఇట్టి



విషయంపై అధికారులు చొరవ తీసుకొని సీఈఓపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని భాస్కర్ కోరారు

# ఆరెగూడెంలో శ్రమదానం చేస్తున్న పాలకవర్గం

**గ్రామ సర్పంచ్ పెరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్**

**ఆలేరు జనవరి 6( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పెరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ మంగళవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు



ఈ సందర్భంగా రోడ్లు శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లూరి లతా నాగరాజు, వార్డు సభ్యులు బరిగల వెంకటేష్, పల్లె భాస్కర్, మారిపోయిన పద్మ, కొల్లూరి ఆంజనేయులు, ఉప్పలమ్మ, శ్రీహరి, మాధురి, నాయకులు హరిబాబు, పంచాయతీ కార్యదర్శి జములా నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉండాలి

**మానసిక వైద్య నిపుణులు శ్రీనివాస రావు, గాయత్రి**

**మండల విద్యాధికారి మల్లికార్జునరావు**

**నాంపల్లి,జనవరి,06(జనవరి):**

విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉండాలని మానసిక వైద్య నిపుణులు మహిపతి శ్రీనివాసరావు ఎం గాయత్రి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్ లోని ఎక్స్ పర్ట్ అండ్ ఎమినెంట్ టాక్ లో భాగంగా పదవ తరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతున్నపుడు బట్టి విధానంలో కాకుండా విషయాన్ని అవగాహన చేసుకుని చదవాలని ఆయన తెలిపారు. మంచి ఆహారపు అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు మంచి ఆలోచనలు వస్తాయని మానసిక వైద్య నిపుణులు శ్రీనివాస రావు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ను సందర్శించిన మండల



విద్యా శాఖ అధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినపుడే విజయం సాధిస్తారన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని తెలిపారు.పరీక్షల సమయంలో సరైన నిద్ర అవసరం అని,మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గైడింగ్ అండ్ కౌన్సిలింగ్ నిపుణురాలు ఎం.గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని, చదివిన అంశానికి ఒకసారి పేపర్ మీద రాసుకుని మనం చదివిన అంశాన్ని చెక్ చేసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు.అనంతరం ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా యోగా, మెడిటేషన్ చెయ్యాలని ఆమె తెలిపారు. విద్యార్థులు కేవలం పరీక్షల సమయంలోనే కాకుండా మొదటి నుంచి చదవాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా యోగ, మెడిటేషన్ చేయాలని చూచించారు.

# నాంపల్లిలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కార్యక్రమం

**నాంపల్లి,జనవరి,06(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్ లో మండల బీజేపీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబెర్స్ లను సన్మానించారు. నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ లాంటి క్రీడలు మండలానికి ఒకటి చొప్పున నిర్వహించి పార్లమెంట్ స్థాయిలో ఏంపిక చేస్తారు. ఈ క్రీడల ద్వారా యువకులలో నైపుణ్యం పెంపోందిచడానికి దోహద పడతయన్నారు.ఈ కార్యక్రమంలో పోగుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కాంతరెడ్డి, పొలగోని శ్రీకాంత్, గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, పానగంటి మహేష్, ప్రవీణ్ చారి,దేవేందర్, లింగటం నరేష్,కామిశెట్టి శ్రీను, హరిసేటు, లక్షయ్య, నాంపల్లి శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ను జయప్రదం చేయాలి

**– సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు**

**మిర్యాలగూడ,జనవరి 06,(ప్రజాజ్యోతి):**

సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిలభారత స్థాయి ముగింపు ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలోలక్షలాదిమందితో నిర్వహించే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో జన సేవాదళ్ కవాతులు ప్రదర్శనలు నిర్వహిస్తారని న్నారు. యూపీఎ ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషి చేసి చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షల పైగా కుటుంబాలు కోటి ఎకరాలు భూమిపై హక్కు పొందెందుకు సిపిఐ పోరాడిందన్నారు. మోడీ ప్రభుత్వం 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తామనిసంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారులకు వచ్చి బిజెపి అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారాన్నినిలబెట్టుక ుంటూ వస్తుందన్నారు. దశాబ్దాలుగా ప్రజలు కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, బ్యాంకులు, టెలికాం, గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలను సైతం ప్రైవేటుకుకట్టబెట్టిందన్నారు. దేశ సంపదను బడా బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఆదాని,అంబానీలాంట వారికిదోచిపెడుతున్నారన్నారు. సంపన్నులు మరింత సంపన్నులుగాఅవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులనుపెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారు. వీటి రద్దు కొరకు సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యత గురించి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. భారీ బహిరంగసభకు అన్ని వర్గాల ప్రజలు శ్రేయోభిలాషులు రైతులు వ్యాపారులు ఉద్యోగులు





కార్మికులు అన్ని వర్గాల ప్రజలుతరలిరావాలన్నారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజన్నపల్లి రామలింగం మండల సమితి సభ్యులు ఎండి.సయీద్ వలపట్ల వెంకన్న, దాసర దుర్గమ్మ, ఎస్కే షమీం, బంటు రాజేశ్వరి, బంటు బుచ్చయ్య పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యులుగా వికలాంగులకు అవకాశం కల్పించాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వికలాంగుల సంఘం**

**గుండాల, జనవరి 06 (ప్రజా జ్యోతి):**





ఇటీవల నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ పాలకవర్గాలతో పాటు కో-ఆప్షన్ సభ్యుల నియామకాల్లో వికలాంగులకు తగిన అవకాశం కల్పించాలని కోరుతూ గుండాల మండల వికలాంగుల సంక్షమ సంఘం నాయకులు జివ్వాజి మహేందర్ జిల్లా కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల నాయకుడు జవ్వాజి మహేందర్ మాట్లాడుతూ, సకలాంగులతో పాటు వికలాంగులు కూడా సమాజ అభివృద్ధిలో సమాన భాగస్వాములు కావాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో వికలాంగులకు వారి కోటాలో కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కులను పరిరక్షంచే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

# బోగస్ ఓట్లు తొలగించకుండా ఎన్నికలు నిర్వహించడం దారుణం

**– మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్**

మిర్యాలగూడ,జనవరి 06,( ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో బోగస్ ఓట్లు తొలగించ కుండా ఎన్నికలకు సిద్ధం కావడం దారుణమని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు,మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ డి. మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మునిసిపల్ అధికారులు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించగా తాము మరికొంత మంది బోగస్ ఓట్లు సుమారు 13,000 వరకు ఉన్నాయని అందు లో 8వ వార్డులో ఎక్కువ ఉన్నాయని , ఆధారాలతో చూపగా అది రెవిన్యూ శాఖ పరిధిలోనిదని వారికి నివేదిస్తానని కమీషనర్



చెప్పారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి తొలగించాలని కోరుతున్నా అలాగే ఉంచారన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పుడు అన్ని పార్టీల అభిప్రాయం తీసుకుని అమలు చేసే ఆలోచన లేనప్పుడు అఖిల పక్ష సమావేశం నిర్వహించడం అవసరం లేదన్నారు. సమావేశం నిర్వహించడం అనవసరమన్నారు. వారి వెంట సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, రిటైర్డ్ ఎఇ సత్యనారాయణ లున్నారు.

# లైసెన్స్ ఉంటేనే చేపల వేట

**రేబల్లె మత్స్యకారుల వివాదం**

**నేపథ్యంలో అధికారుల నిర్ణయం**

**గ్రామంలో విచారించిన అధికారులు**

**గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత**

**చింతలపాలెం జనవరి 6 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండలం రేబల్లె గ్రామంలో కృష్ణా నదిలో చేపల వేట విషయంలో మత్స్యకారుల మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో మంగళవారం మండల అధికారులు, మత్స్య శాఖ అధికారులతో కలిసి గ్రామంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ జి ఉపేందర్



మాట్లాడుతూ నూతనంగా జిల్లా మత్స్య శాఖ నుండి లైసెన్సులు పొందిన వారికే చేపల వేట కొనసాగించే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు. లైసెన్స్ పొందేందుకు గ్రామ కార్యదర్శి నుంచి నివాస ధ్రువీకరణ పత్రం తీసుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ విచారణ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో వి వి రామచంద్రరావు, ఎంపీఓ భూపాల్ రెడ్డి, ఆర్ ఐ వాసు పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తట్టుకోలేక టిఫన్ సెంటర్ నడుపుతున్న వ్యక్తి ఆత్మహత్య

**మునుగోడు, జనవరి,06, (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని యాదాద్రి –భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం పోర్లగడ్డతండా గ్రామానికి చెందిన వద్య భాస్కర్ తండ్రి లచ్య వయసు 34 సంవత్సరాలు, కులం లంబాడా, అనే వ్యక్తి గత 4 సంవత్సరాల నుండి చండూర్ రోడ్డు లో టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ అతని భార్య పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. అయితే హెూటల్ వ్యాపారం సరిగా జరగక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి అప్పులు అయినాయి. ఇట్టి విషయంలో మనస్థాపనికి గురయి అప్పులు ఎట్లా తీర్చాలి అనే బాధతో నిన్న రాత్రి అందరు పడుకున్న తర్వాత అతను కిరాయికి ఉంటున్న నివాసంలో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయార తెల్లవారుజామున 04:00 గంటలకు మృతిని భార్య, తండ్రి నిద్రలేచి చూసేసరికి అప్పటికే చనిపోయినాడు. తెలుసుకొని ఇట్టి విషయంలో మృతిని తండ్రి లచ్య మునుగోడు పిఎస్ నందు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ ఇరుగు రవి ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. తెలిపారు



# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

## . సర్పంచ్ దున్నా శ్రీనివాస్ :





**నడిగూడెం ,జనవరి 6, ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో నడిగూడెం గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచి దున్నా శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు లను ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అవసరాలను గుర్తించి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులమైన మేము సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికై ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులతో సన్మానం పొందటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ పాఠశాల విద్యార్థులుగా గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మమ్ములను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు శ్రీదేవి, షేక్ మేరాజుద్దీన్, ఎండి మౌలానా, కత్తి వెంకటేశ్వర్లు, వి ఎల్ ఎన్ చారి, బి వెంకటేశ్వర్లు, కే అహల్య దేవి, ఆర్ నర్సిరెడ్డి, జె నవీన్,వేపూరి పర్వతాలు, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ తో యూరియా బుకింగ్ సులభం

**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి)**

వ్యవసాయ మొబైల్ యాప్ బుకింగ్ తో రైతులకు యూరియా పంపిణీ సులభతరం అవుతుందని హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత తెలిపారు. మంగళవారం హాలియాలోని కొత్తపల్లి సహకార సంఘం తోపాటు ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కార్యక్రమాన్ని యాప్ ద్వారా చేపట్టడంతో రైతులకు చేరడం సులభతరమైందన్నారు. మంగళవారం ఒక్క రోజే ప్రైవేట్ డీలర్ల వద్ద నుండి 50 టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయడం వల్ల ఎటువంటి తారతమ్యాలకు తావు లేకుండా, కృత్రిమ కొరతను అరికట్టడానికి ఉపయోగపడిందన్నారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అవగాహన లేని రైతులకు మండల వ్యవసాయ శాఖ తరపున రైతులకు యాప్ వినియోగం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకన్న,వ్యవసాయ విస్తీర్ణ అధికారి నాగయ్య, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మండల సెక్రటరీ అధ్యక్షుడిగా ఈర్ల నారాయణరెడ్డి ఎన్నిక.

**నడిగూడెం, జనవరి 06, ప్రజా జ్యోతి:**

మండలం లోని గ్రామపంచాయతీ ల కార్యదర్శులు ఎన్నిక మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీఓ విజయ కుమారి ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల సెక్రటరీ లలినడిగూడెం, జనవరి 06, మండలం లోని గ్రామపంచాయతీ ల కార్యదర్శులు ఎన్నిక మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీఓ విజయ కుమారి ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల సెక్రటరీ ల అధ్యక్షుడి గా ఈర్ల నారాయణ రెడ్డి బృందావనపురం సెక్రటరీ, గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అన్వర్ పాషా కరివిరాల సెక్రటరీ, ఉపాధ్యక్షులుగా ఉమారాణి నడిగూడెం సెక్రటరీ,ప్రధాన కార్యదర్శి గా వెంపటి శోభన్ బాబు ఈ కే పేట్ సెక్రటరీ,ట్రెజరరీ గా రాంపల్లి సతీష్ కుమార్ సిరిపురం సెక్రటరీ,మీడియా కన్వీనర్ గా రణబోతు మల్లారెడ్డి వల్లాపురం సెక్రటరీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధాన సమస్య లను త్వరితగతిన ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించి ప్రజల మన్న నలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామపంచాయతీ ల సెక్రటరీ లు పాల్గొన్నారు. అధ్యక్షుడి గా ఈర్ల




నారాయణ రెడ్డి బృందావనపురం సెక్రటరీ, గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అన్వర్ పాషా కరివిరాల సెక్రటరీ, ఉపాధ్యక్షులుగా ఉమారాణి నడిగూడెం సెక్రటరీ,ప్రధాన కార్యదర్శి గా వెంపటి శోభన్ బాబు ఈ కే పేట్ సెక్రటరీ,ట్రెజరరీ గా రాంపల్లి సతీష్ కుమార్ సిరిపురం సెక్రటరీ,మీడియా కన్వీనర్ గా రణబోతు మల్లారెడ్డి వల్లాపురం సెక్రటరీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధాన సమస్య లను త్వరితగతిన ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించి ప్రజల మన్న నలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామపంచాయతీ ల సెక్రటరీ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్ హౌస్ లో జరిగిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్,రైతు భరోసా వంటి పథకాలపై ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. మహిళా కాంగ్రెస్ లో పని చేసే



వారికి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలని ఆమె డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో కూడా మహిళా కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ జనరల్ సెక్రటరీ నాగమణి రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ,ఊట్కూరు దివ్య,అనితారెడ్డి,జయమ్మ,సావిత్రమ్మ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7 నుంచి సంస్థాన్ నారాయణపూర్ లో.. ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ పోటీలు ప్రారంభం

## వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల నాగరాజు

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 06, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 పోటీలు జనవరి 7 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఎస్ ఎన్ పి ఎల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల నాగరాజు ప్రకటించారు. మంగళవారం ఉప్పల నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మండల స్థాయిలో సంస్థాన్ నారాయణపురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లోనే క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఈ క్రికెట్ పోటీలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు అనేకమంది యువకులు హాజరై తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 40 టీములకు పై గా క్రికెట్ టీములు ఆడడానికి తమ పేర్లను నమోదు చేయించుకున్నారని తెలిపారు. క్రికెట్ పోటీలకు స్పాన్సర్లుగా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, డిసిసి జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు దోనూరు జయపాల్ రెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ లు వ్యవహరిస్తున్నారని, సీజన్ ఫైవ్ పోటీల నిర్వహణ అధ్యక్షునిగా కొండ నవీన్ గౌడ్ వ్యవహరించనున్నట్లు గా ఉప్పల నాగరాజు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలను విజయవంతం చేయడానికి క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.



# సర్పంచ్ కి ఉపాధి హామీ పథకం మేట్లు, కూలీల ఘన సన్మానం





**అనంతగిరి,జనవరి 6 , (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో గత 20 సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసి ఘన విజయం సాధించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం మేట్లు మరియు కూలీలు మంగళవారం రోజున ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది ఈ సంధర్భంగా మేట్లు మరియు కూలీలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నందిగామ శ్రీనివాసులు సేవలను కొనియాడారు గ్రామ సర్పంచ్ గా నందిగామ శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామం మరింత పురోభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షంచారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, మేట్లు కొల్లు సుబ్బారావు బుర్రా వీరబాబు, గడ్డం వీరబాబు, హనుమంతు, లక్ష్మ నరసింహారావు, నేరెళ్ళ నర్సయ్య, చింతకాయల నాగేంద్ర, కొల్లు సీతరామయ్య, బాదర బోయిన నాగేంద్ర, దాసరి రమాదేవి ,శీలం శోభారాణి, మేళ్ళచెర్వు చిన బిక్షం, గరిడేపల్లి ధనమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు కంటు వేణు తదితరులు పాల్గొన్నారు

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఇరుముడి మహోత్సవం





**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

ఇరుముడి కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొనడం కోదాడ లోని శ్రీరంగపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుడు కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడిని స్వామివారికి సమర్పించి భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుర్రి గోపయ్య, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు వెంకటరెడ్డి జెసిబి, జై హనుమాన్ ఇండస్ట్రీస్ అధినేత బొలిశెట్టి రాము, దేవాలయ వైస్ చైర్మన్ చిత్తలూరు వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, మల్లు రోహిత్ రెడ్డి, సిరంశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన శ్రీనివాస్, బోడ శివలింగయ్య, అవిరే వెంకటేశ్వర్లు, శంకర్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# సహజసిద్ధ పద్ధతులతో భూసారం పెరుగుతుంది



**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

సహజ సిద్ద పద్దతులతో భూసారంపెరుగుతుందని వ్యవసాయ సామాజిక కార్యకర్త, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. మంగళవారం ఆయన స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా కోదాడ మండలం భీక్యతండా, రామలక్ష్మ పురం, ఎర్రవరం, గణపవరం, తొగర్రాయి, గుడిబండ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం మార్పులు చోటు చేసుకోవడం తో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయన్నారు. వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న వేప ఆకులతో నీమస్త్రం, తూటికాడ, ఆవు, మూత్రం పేడ ద్రావణం, కాషాయలు వాడి సమర్ధవంతంగా నివారించవచన్నారు. అలాగే నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అమరగాని లక్ష్మయ్య, కొండా దనమూర్తి, వట్టికూటి గురవయ్య, గూడెపు నాగేశ్వరావు, రాపోలు సాయన్న, కంపెసాటి సతీష్, అమరగాని పెద్దులు పాల్గొన్నారు.

# నడిగూడెం మండల సెట్రరీ అధ్యక్షుడిగా ఈర్ల నారాయణరెడ్డి ఎన్నిక.

**నడిగూడెం, జనవరి 06, ప్రజా జ్యోతి:**

మండలం లోని గ్రామపంచాయతీ ల కార్యదర్శులు ఎన్నిక మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీఓ విజయ కుమారి ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల సెక్రటరీ ల నడిగూడెం, జనవరి 06, మండలం లోని గ్రామపంచాయతీ ల కార్యదర్శులు ఎన్నిక మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీఓ విజయ కుమారి ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల సెక్రటరీ ల అధ్యక్షడి గా ఈర్ల నారాయణ రెడ్డి బృందావనపురం సెక్రటరీ, గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అన్వర్ పాషా కరివిరాల సెక్రటరీ, ఉపాధ్యక్షులుగా ఉమారాణి నడిగూడెం సెక్రటరీ,ప్రధాన కార్యదర్శి గా వెంపటి శోభన్ బాబు ఈ కే పేట్ సెక్రటరీ,ట్రెజరరీ గా రాంపల్లి సతీష్ కుమార్ సిరిపురం సెక్రటరీ,మీడియా కన్వీనర్ గా రణబోతు మల్లారెడ్డి వల్లాపురం సెక్రటరీ లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధాన సమస్య లను త్వరితగతిన ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించి ప్రజల మన్న నలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామపంచాయతీ ల సెక్రటరీ లు పాల్గొన్నారు. అధ్యక్షడి గా ఈర్ల నారాయణ రెడ్డి బృందావనపురం సెక్రటరీ, గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అన్వర్ పాషా కరివిరాల సెక్రటరీ, ఉపాధ్యక్షులుగా ఉమారాణి నడిగూడెం సెక్రటరీ,ప్రధాన కార్యదర్శి గా వెంపటి శోభన్ బాబు ఈ కే పేట్ సెక్రటరీ,ట్రెజరరీ గా రాంపల్లి సతీష్ కుమార్ సిరిపురం సెక్రటరీ,మీడియా కన్వీనర్ గా రణబోతు మల్లారెడ్డి వల్లాపురం సెక్రటరీ లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధాన సమస్య లను త్వరితగతిన ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించి ప్రజల మన్న నలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామపంచాయతీ ల సెక్రటరీ లు పాల్గొన్నారు.



# మేజర్ మంచినీటి పైపులైను లీకేజీ ను పరిశీలించిన సర్పంచ్



**అనంతగిరి ,జనవరి 6 (ప్రజాజ్యోతి):**

త్రిపురవరం గ్రామంలో నాయకన్ గూడెం వెళ్లే రహదారిలో నాలుగోవ వార్డులో మేజర్ మంచినీటి పైపులైను లీకేజీ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ పరిశీలించారు. వారి భర్త కృష్ణ దగ్గర ఉండి పైపు లైను పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా మంచినీరు అందిస్తామన్నారు. పైపులైన్లో ఏర్పడిన లీకేజీ సమస్యను గ్రామ సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ స్వయంగా సమస్య తీవ్రతను గమనించిన వెంటనే సంబంధిత సిబ్బందితో మాట్లాడి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం గ్రామపంచాయతీ ప్రధాన బాధ్యత అన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. పైప్లాన్ లీకేజీ కారణంగా నీటి వృథ జరుగుతుండటాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకున్నామని చెప్పారు. సర్పంచ్ ఆదేశాల మేరకు పైపులైన్ మరమ్మతుల పనులను వెంటనే ప్రారంభించగా, త్వరలోనే పనులు పూర్తి చేసి సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని సంబంధిత సిబ్బంది గ్రామ కార్యదర్శి తెలిపారు.

# విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి .. సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య





**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య సందర్శించారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, పాఠశాల నిర్వహణ విధానం, బోధన స్థాయి డిజిటల్ బోర్డుల సంఖ్య, వాటి ఉపయోగం వాటి పనితీరు ఇంకా ఏ వసతులు అవసరమో అన్నివిషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు ఫుట్‌బాల్‌లు అందజేయడం జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత మెరుగు పడేలా ప్రతి ఒక్కరు పాటు పడాలని ఉపాధ్యాయులను,తల్లితండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత, ఇర్లా శ్రీనివాసరెడ్డి,కొండ ధనమూర్తి,శ్యామకురి, గురవయ్య, నాగ స్వరూప్, విద్యార్థిని విద్యార్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి దివ్య సంకల్ప పాదయాత్ర

**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

సంకల్పంతో సాగే ప్రతి యాత్ర శుభ సూచకం తమ్మరబండపాలెం బండపై వెలిసిన సుమారు 1000 సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య రూపాన్ని దర్శించడం మన అదృష్టం. జనవరి 10, 2026 (శనివారం ఉదయం 8:00 గంటలకు కోదండ రామాలయం కోదాడ నుండి స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధి, తమ్మరబండ పాలెం సుమారు 5 కిలోమీటర్లు మార్గమధ్యంలో తమ్మర రామాలయంలో సీతారాముల ఆశీస్సులు తీసుకొని భజన కీర్తనలు, కోలాట నృత్యాలతో ఆధ్యాత్మిక సందడితో పురుషులు ఉ సంప్రదాయ తెల్లని వస్త్రాలు మహిళలు ఉ పసుపు రంగు వస్త్రాలు స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాద వితరణ.భక్తికి సంకల్పం తోడైతే, ఈ ప్రపంచంలో ఏ సాధనకైనా దారి చూపే మనోధైర్యాన్ని ప్రసాదించే మహాయాత్ర ఇది. ఈ పవిత్ర పాదయాత్రలో మీరు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము.మనమందరం కలిసి నడుద్దాం శ్రీవారి దివ్య ఆశీస్సులు పొందుదామని రామిశెట్టి కృష్ణవేణి 9948029497 తెలిపారు.

# సూర్యాపేట లో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):**

బుధవారం 07-01-2026 సాయంత్రం సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సన్మాన గ్రహీతగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ విచ్చేయుచున్నారు.ప్రముఖ పాత్రికేయులు రచయిత పులగం చిన్నారాయణ విశిష్ట అతిథిగా పాల్గొంటారు.సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ ఆరాధన ఉత్సవాలు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహిస్తారు.ఈరోజు సుధా బ్యాంకులో జరిగిన సన్నాహక సమావేశంలో పుర ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా,బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ డాక్టర్ మిన్నా రామకృష్ణ,అప్పం శ్రీనివాస్,పటేల్ నరసింహారెడ్డి ఏపూరి శ్రవణ్ కుమార్ బోనగిరి భాస్కర్ బొలిశెట్టి మధు తోట శ్యాం ప్రసాద్ ఇరిగి కోటేశ్వరి తదితర ప్రముఖులు పాల్గొని ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.ఈ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో ప్రముఖ కళాకారులచే నృత్య కార్యక్రమాలు శాస్త్రీయ సంగీతక చర్యలు నిర్వహించబడతాయి.

# ప్రవచనాలు విని అభినందనలు తెలిపిన వంశికృష్ణమాచార్యులు

కోదాడ టౌన్,జనవరి 06 (ప్రజా జ్యోతి):

కోదాడ రంగనిగుడి లో జరుగుతున్న ధనుర్మాసోత్సవ పూర్వక ప్రవచనాలను గూర్చి తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారు పరిశీలించడం జరిగింది.పరిశీలకులు శ్రీమాన్ భాగవతుల వంశీకృష్ణమాచార్యులు ఉదయం7గంటలకే విచ్చేసి తిరుప్పావై సేవా కాలంలో పాల్గొని, అనంతరం శ్రీమాన్ ముడుంబైలక్ష్మణాచార్యులు చెప్పిన ప్రవచనంను విని ఆనందించి ప్రశంసించారు. ఈ నెలరోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో విశేషం సంఖ్యలో భక్తులు, ఆలయార్చకులు, ఈవో, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# హెల్మెట్ పెట్టు పెట్రోల్ పట్టు

**హెల్మెట్ వల్ల తల గాయాలు ప్రాణనష్టం ఉండదు**

**హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదు.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ జనవరి 6 (ప్రజా జ్యోతి)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, రేపటి నుంచి అనగా బుధవారం నల్గొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ ఉ నో పెట్రోల్ః నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, అందరూ చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కోరారు.



# టి యు జేఏసీ మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం

### ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ,ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం,తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిక మ్యానిఫెస్టో ప్రకటించి,అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఆచరణలో జాప్యం చేస్తూ,నేటికీ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి,సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు,ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని చెప్పారు.తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు.తెలంగాణ విద్యార్థి




ఘనపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు.ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి,కొండేటి వేణుగోపాల్ రెడ్డి,కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు.తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి,సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్.. సయ్యద్,ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్,దువ్వ గిరి,ధరావత్ శంకర్,ఆరే శేఖర్ రెడ్డి,బద్రి గౌడ్,సిరివెళ్ల శ్రీనివాస్,బుర్రి శరత్,యూసుఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

### ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన రావుల కృష్ణయ్య

### ధన్యవాదాలు తెలిపిన పాలకవీడు మండల కమిటీ

**పాలకవీడు, జనవరి 6(ప్రజా జ్యోతి):**

మంగళవారం రోజున శంషాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తున్న 44వ ఏబీవీపీ రాష్ట్ర మహాసభను ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా రావుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని యువతను రాజకీయాలకు ఆహ్వానిస్తూ వారికీ తగిన సూచనలతో ప్రేరణ కలిగించి, రాజకీయాలలో ముందుగా ఉన్న వారికీ, జోష్ నింపేందుకు యువ పురస్కార్ అవార్డు లను ప్రధానం చేయడం జరిగింది. పాలకవీడు



మండలం ముసిగొడ్డు సింగారం గ్రామ వాసి డాక్టర్ రావుల కృష్ణయ్య ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పాలక వీడు బిజెపి పార్టీ తరపున రావుల కృష్ణయ్య గకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మండల కమిటీ.

# ఉపాధి హామీ పథకం పై ఓపెన్ ఫోరం

### రూ.2.84 కోట్ల రూపాయల పనులపై సోషల్ ఆడిట్

**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి)**

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి హాజరై ఆయా గ్రామాల్లో నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికలపై సమీక్ష చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆయా గ్రామాల్లో చేపట్టిన పలు పనుల్లో అధికారుల పర్యవేక్షణ పై జిల్లా అధికారి క్షత్రస్థాయి నివేదికలను సమీక్షంచారు.గత వారం రోజులుగా ఆయా గ్రామాల్లో రిసోర్స్ పర్సన్ లు నిర్వహించిన సోషల్ ఆడిట్ లో కూలీల వేతనాలు చెల్లింపులపై పలు రిజిస్టర్ లను మస్టర్లను పరిశీలన చేపట్టారు.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో గడచిన ఆర్థిక సంవత్సరంలో




సుమారు రూ.2.84 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పథకంలో అంతర్గత రహదారులు, ఫీడర్ ఛానల్,సిసి రహదారులు పలు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు.ఉపాధి హామీ పనులను ఎటువంటి అవినీతి లేకుండా చేపట్టాలని సూచించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఏపీడి బాలకృష్ణ,అంబుడ్స్ మెన్ గౌరీ మహమ్మద్,ఎంపీడీవో సుజాత ఏపీవో ప్రవీణ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలి

### రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

### రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సూర్యాపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిందన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో కూడా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.త్వరలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులందరూ సిద్ధంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,ఉచిత విద్యుత్,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఆరోగ్యశ్రీ పథకం పరిమితి పెంపు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ధాన్యానికి మద్దతు ధర,బోనస్ వంటి పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రెండేళ్లలోనే వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేశామన్నారు.ప్రైవేట్ రంగంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం తమదన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల వారిని విస్మరించారని అన్నారు.రాబోయే పదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరిగిందన్నారు.టిక్కెట్ల విషయంలో ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.సూర్యాపేటలో మూడుసార్లు ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన కూడా పార్టీ బలంగా ఉందని,కొందరి వల్ల పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు.పార్టీలోని అందరికీ న్యాయం చేస్తామని,ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దే బాధ్యత తమదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రవిబాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా,ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డాక్టర్ రామ్మూర్తి యాదవ్,మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న,యాట వెంకన్న, ఉపేందర్, దేవేందర్,పార్టీ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి బాటలు

గరిడేపల్లి,జనవరి 06,(ప్రజా జ్యోతి):

దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు.కల్మల్ చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో దాతల సహకారంతో టాయిలెట్లు,స్టోర్ రూమ్ నిర్మాణ పనులకు మంగళ వారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులే కాక గ్రామంలోని దాతలు సహకరం తీసుకొని గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానని తెలిపారు,గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు అరె వెంకటరెడ్డి తల్లి లక్ష్మమ్మ సొంత ఖర్చులతో టాయిలెట్ల నిర్మాణానికి సహకరించగా,బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుగురు సత్యనారాయణ రెడ్డి నారాయణమ్మ స్టోర్ రూమ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన పనుల విషయంలో దాతలు ముందుకు వచ్చి



సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాతల ఇద్దరిని శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుత్తికొండ వెంకటరమణారెడ్డి,కుక్కునూరు అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కందుల త్రివేణి నవీన్, అమరవరపు నాగయ్య,ఆర్ వెంకటరెడ్డి,ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి,గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):

అపూర్వ దివ్యాంగుల పాఠశాల కరస్పాండెంట్ డి.మదనాచారి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కోర్టు చాంబర్ లో లీగల్ సర్వీస్ అథరిటీ జడ్జి పర్వీన్ కౌసర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల అందరితోపాటు సమానమేనని వైకల్యం శరీరానికి కానీ మేధస్సు కు కాదని నూతన సంవత్సరం లో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ డాక్టర్ పట్టా అందుకున్న పద్మభూషణాచారి

చింతలపాలెం జనవరి 6 (ప్రజా జ్యోతి)

: చింతలపాలెం మండలం నుంచి ఫార్మసీ విభాగంలో పీహెచ్‌డీ సాధించిన తొలి పరిశోధకుడిగా వేములూరి పద్మభూషణాచారి గుర్తింపు పొందారు. అనురాగ్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ నుంచి ఆయన డాక్టరేట్ పట్టాను విజయవంతంగా పూర్తి చేశారు. "స్టేబిలిటీ ఇండికేటింగ్ మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ సెల్టెడ్ డ్రగ్స్ బై లిక్విడ్ క్రోమటోగ్రఫీ" అనే అంశంపై నాలుగు సంవత్సరాల పాటు పరిశోధన నిర్వహించి, 2025 డిసెంబర్ 30న పీహెచ్‌డీ డిగ్రీను పొందారు. ఈ పరిశోధనను డా. డి. శిరీషా మార్గదర్శకత్వంలో పూర్తి చేయగా, ఆమె అందించిన సహకారం, ప్రోత్సాహానికి పద్మభూషణాచారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆయన అనురాగ్ ఫార్మసీ కాలేజ్, కోదాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి వేములూరి రంగాచారి మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) డైరెక్టర్‌గా, పీఏసీఎస్ చింతలపాలెం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. స్వస్థలం చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామం. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వారి ఆశీర్వాదాలే ఈ విజయానికి ప్రధాన కారణమని పద్మభూషణాచారి తెలిపారు.



# కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యమేమీ లేదు

తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం

పార్టీ పెద్దలు ఆలోచించాలి

రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే

ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్

కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్

ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మరి ఇంతకీ ఆయన ఎందుకు అలా అన్నారు.. సొంత పార్టీకే ఎందుకు వా ర్నింగ్ ఇచ్చారు.. పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడి యాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూ?షన్ అయ్యేదన్నారు.

# ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే కాంగ్రెస్‌పై పోరాటం

జూరాల పూర్తి చేశారంటే.. అది బీఆర్ఎస్ పుణ్యమే

సీఎం రేవంత్‌రెడ్డి భేషజాలానికి పోవద్దు

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం అట్టర్ ఫ్లాఫ్

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజలు వలసలు పోయింది గత కాంగ్రెస్ పాలనలోనేనని ఆరోపణలు చేశారు. ఇవాళ(మంగళవారం) మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు శ్రీనివాస్‌గౌడ్. జూరాల ప్రాజెక్టు పూర్తి చేశారంటే.. అది బీఆర్ఎస్ పుణ్యమేనని చెప్పుకొచ్చారు.స్వల్ప నీటి లభ్యత ఉన్న జూరాల వద్దని 306 టీఎంసీల నీటి లభ్యత ఉన్న శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సోర్సుగా మార్చామని స్పష్టం చేశారు. పాలమూరు లిఫ్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాము ప్రయత్నించామని చెప్పుకొచ్చారు. ఈ విషయం కాంగ్రెస్ నేతలకు కనిపించటం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు.